# డేటింగ్



పి.యస్. నారాయణ

కొన్ని గంటల క్రితం కలకత్తాలో బయల్దేరిన నేను — మూడు సంవత్సరాల తర్వాత హైదరాబాద్‌లో విమానం దిగుతుంటే నాకేదో కొత్త ప్రదేశంలో దిగుతున్నట్లనిపించింది.

ఎక్కడో ఆకాశంలో కలిసిపోతున్న నల్లటి వికృతమైన పొగలేదు. మబ్బుల్ని అంటే పొగ గొట్టాలూ లేవు. ఏదో పల్లెలో-పట్టణానికి దూరంగా వున్న పల్లెలో చిన్న చిన్న కొండ గుట్టలనడుమ ఓ పల్లెటూరి రైల్వే స్టేషన్‌లా, నిశ్శబ్దంగా వున్న ఆ ప్రదేశంలో విమానం దిగాను.

ఎదురుగా శేఖరం, చలపతి.

"హల్లో" చేయెత్తి నవ్వాను.

వాళ్ళు ఆహ్వాన సూచకంగా నవ్వారు.

వాళ్ళ నడుమ రామం కనబడలేదు.

ఆత్రంగా నలుమూలలా చూసిన నాకు నిరాశే మిగిలింది.

చలపతి ఎంబాసిడర్ మెయిన్ రోడ్డుమీద దొర్లుతున్నప్పుడు "రామం రాలేదా?" అని అడిగాను.

రామం రాకపోవటం నాకు విచిత్రంగానేవుంది.

నేను వాళ్ళ మొహాన ఆమాట అనలేకపోవచ్చుగాని, వాళ్ళ ముగ్గురిలో రామంతోటే నాకు ఎక్కువ అనుబంధమున్నది.

'రాలేదు' అన్నాడు ముభావంగా చలపతి.

'ఊళ్ళో లేడా?' ఉత్సుకతతో అడిగాను.

"లేడు!" శేఖరం అన్నాడు.

"రెండు రోజులుండేట్లు వచ్చావా ..లేకపోతే ..."

చలపతి మాట పూర్తి గానేకానే. "ఎల్లుండి సాయంత్రం వెళ్ళిపోవాలి. రేపే మా డైరక్టర్స్ మీటింగు...అయితే రామున్ని చూడలేనన్నమాట." నేను కొంత నిరాశగా అన్నాను 'నేను వచ్చే సమయానికే వాడికేం కొంపలంటుకు పోయాయి?'

'నీ మొఖం చూపించలేక' అలా త్వర త్వరగా అన్నాడు చలపతి.

'అదేమిటి?' ఆశ్చర్యంగా అడిగాను.

"వాడి మొఖం...నేను తరువాత చెబుతా లేరా మూర్తీ! అదంతా ఓకథ!" శేఖరం ఏదో దాస్తున్నట్టుగా మాట్లాడాడు. "ఇప్పుడు నీకు వేరే ఇంకేం ప్రోగ్రాం లేదుగదా?"

"రేపుదయం అయ్యేవరకూ నా కాలమంతా మీ చేతుల్లోనే పెడుతున్నాను!"

ఎందుకో నిరాశగా వున్నది.

నన్ను రిసీవ్ చేసుకునేందుకు రామం వస్తాడనుకున్నాను.

రాలేదు!

పదే పదే వాడిని అనుకుంటున్నా వాళ్ళిద్దరూ ఎక్కువ బాధపడతారోనని నా భయం.

"సికింద్రాబాద్‌లోకి [illegible]" అడిగాను.

"ఇప్పుడెక్కడికి?"

"[illegible] గార్డెన్ కి"

"దేనికి?" [illegible]

"[illegible]

[illegible]

నాకు [illegible] — [illegible]

సంవత్సరాల తరువాత తిరిగి కలుసుకుంటున్న సమయంలో ఈ ఆనందోత్సవం!

—కాని, రామం లేడు!

చలపతి ఎంబాసిడర్‌ను లిఫ్టో ముందు ఆపాడు స్టీరింగ్ ముందునుంచి దిగుతూ నవ్వి. "నీకు వర్షం ఏమీ లేదుగదా!" అన్నాడు నా కళ్ళల్లోకి చూస్తూ.

నేనూ నవ్వాను. 'అరుణ కొన్ని వందలమైళ్ళ దూరంలో వున్నది ..అంత పట్టింపేమీలేదు!'

చలపతి లోపలికి వెళ్లాడు.

శేఖరం. "నీ మిసెస్‌నుగూడా తీసుకురావాల్సిందిరా మూర్తీ!" అన్నాడు.

"నిజమే! నేనూ అలాగే అనుకున్నాను... రెండు రోజులబట్టి కొద్దిగా టెంపరేచర్ వస్తోంది.. మీటింగేదో ముందుగానే ఫిక్సయిపోయింది... తీసుకురాలేకపోయాను"

రామం తరువాత నా కళ్ళముందు కదులుతున్నది వసంత!

"అయితే వసంతకూ, రామంకూ ఏమైనా పేచీ వచ్చిందా' అడిగాను శేఖరం మొఖంలోకి తదేకంగా చూస్తూ.

"ఆదేంలేదు!"

"మరి?"

"చెబుతున్నానుగదా, ఎందుకు తొందర?" పేలవంగా నవ్వాడు.

చలపతి వచ్చాడు.

వెనకాల బేరర్...ఏవేవో సీసాలు సోడాలు.

మళ్ళీ కారు ముందుకు జారింది.

నేను కొద్దిగా చలపతివైపు వంగి, 'సులోచనంటే మీ మిసెస్‌గదూ? నీ పెళ్ళికి వద్దామని ఎంత ప్రయత్నించినా రాలేకపోయానురా, భ వాన్లూ!" అన్నాను.

"అవునులే! మీరా...ఓకంపెనీకి డైరెక్టర్లు... నేనో ఓ మామూలు ప్లీడర్‌గాడిని ... నా మీద మీకెందుకుంటుంది గౌరవం?' అన్నాడు కష్టంగా

"ఛ! అలా ఎందుకనుకోవాలి? ... ఈ రోజున మిమ్మల్ని కలుసుకోవటంతో నా కెంత సంతోషంగా వున్నదో తెలుసా!"

"కృతజ్ఞులం!" విస్ఫూరత పోలేదు కంఠంతో.

"శేఖరం నీ ప్రాక్టీసెలా వున్నదిరా?"

"ఫరవాలేదు!"

ఒక్క క్షణం నిశ్శబ్దంగా గడిచిన తరువాత చాలా సహజ కంఠంతో. "మూడు సంవత్సరాల తరువాత కలుసుకున్నాం ... ఎంతో ఆనందంగా వున్నదిరా బాబులూ! ..ఈ రోజుకోసరం...నేను తపించని నిముషం లేదు!" అన్నాను. మా నడుమ గడిచిపోయిన రంగు రంగుల దృశ్యాలను కళ్ళ ముందు కదిలించుకుంటూ—కళ్ళు చమర్చినయి!

—అయినా రామం మా నడుమ లేడు అనే నిజం మనస్సులో ముల్లులాగుచ్చుకుంటూనేవున్నది

మళ్ళా తిరిగి ఎన్ని సంవత్సరాలకు తిరిగివస్తాను ఈ ప్రదేశానికి? — ఈ మూడు రోజులలోనే ఎక్కడున్నా ఒక్కసారి వాడిని చూడిరావాలి!

మా కారు కిద్వాయ్ గార్డెన్స్‌గేటు దగ్గరకు వచ్చేటప్పటికి, మా కోసరమే అన్నట్లుగా సులోచనా [illegible] సత్యవతీ నిలబడి వున్నారు!

వసంతను చూస్తూనే ఆశ్చర్యపోయాను!

కారు దిగుతుండగానే ముందుకు వచ్చి 'బాగున్నావా" అని అడిగింది వసంత.

"ఇంతకీ నీకేమైంది?...ఒంట్లో బాగుండటం లేదా?" అడిగాను. ఆమె ప్రశ్నకు ఇది సమాధానం కాదు అని తెలిసీగూడా.

వసంత మొఖం నల్లబడింది.

తడబడింది.

"నాకేమైంది? ... బాగానేవున్నానుగదా! ఫేలవంగానవ్వింది.

"ఊఁ...మంచిదే! ఆదేగానాకూ కావాల్సింది!" ఎగతాళిగా అంటూనే నవ్వి ముందుకు అడుగులు వేశాను.

శేఖరం భార్య సత్యవతిని ఇదివరకు ఒకటి రెండుసార్లు చూచాను. అందుకేగుర్తుపట్టానన్నట్లుగా ఆమె మొఖంలోకి చూస్తూనవ్వాను.

ఆమె నవ్వింది.

చలపతి నాపక్కగావచ్చి. 'ఈలావుపాటి ఆమే నాఅర్ధాంగి? అన్నాడు.

మరుక్షణంలోనే ఫక్కుమన్నాడు.

సులోచనసిగ్గుపడుతూ నమస్కారం చేసింది.

చిన్నగావీస్తున్నగాలికి మెల్లగా వూగుతున్నపూలు మాకు స్వాగతవచనాలు పలుకుతున్నట్లనిపించింది

గచ్చుకాలువలో గలగల లాడుతూ పారుతున్న నీటిమీదగా వేసిన చెక్కవంతెన దాటి కాలేజీలోకి వెళ్ళాం.

—నాపక్కగా వసంత నడుస్తోంది!

"రామం ఎక్కడవున్నాడు." అడిగాను.

ఏదో అఘాటుగా విన్నట్లుగా నామాటకు ఉలిక్కిపడింది.

నేను రెట్టించాను.

"వాళ్ళ ఊళ్ళోనే!"

'నేను వస్తున్నాగూడా వీలుచేసుకోలేనంత పనుల్లో మునిగి పోయాడా?"

'ఏమో?"

'మీయిద్దరూగానీ ఏమీతగువులాడుకోలేదుగదా!"

'లేదు.' అన్నట్లుగా తలఅడ్డంగా తిప్పింది.

"మరి?'

"ఏమో అన్నానుగదా!" నాకేంతెలియదు!... మీ మిత్రుడి విషయం మీకే తెలియాలి! మొఖం చిన్నదిచేసుకున్నది.

ఎదురుగ్గా వల్లంలో అందంగా మెత్తగావున్న గడ్డిమీద పేంకుర్చీల్లో కూర్చున్నాం. పక్కగా కనపడుతున్న సగంఎండిపోయిన, కాలువలో - పైకి మొలుచుకొచ్చినట్లున్న రాళ్ళమీద - చాకలివాళ్ళు బట్టలు పేర్చుకొని ఉతుకుతున్నారు.

అప్పుడప్పుడు మా మధ్యగా కుక్కలు పరుగెడుతున్నాయి!

"ఇది ఔటింగుకు మంచి అనువయిన స్థలమే " అన్నాను.

"అవును!...రిజర్వేషన్ చాలా కష్టంగూడా!"

ఎత్తుమీద వున్న కొబ్బరిచెట్ల ఆకులనీడలు మా మీదగా కదలాడుతున్నాయి. లాన్‌ను తోటమాలి నీళ్ళతో తడుపుతున్నాడు. చల్లటిగాలి హాయిగా వున్నది.

సులోచన మా మధ్యవున్న టీపాయ్‌మీద నెస్‌కేఫ్ కలుపుతోంది.

'ఈ రోజు ప్రోగ్రాం ఏమిటి - మనకు" అన్నాను శేఖరం మొఖంలోకి చూస్తూ తరువాత పావుగంటకు.

రామం లేకపోవటం నాకు నిరాశే కలిగించినా, వాళ్ళ నడుమ సంతోషంగా గడపకతప్పదు!

"ఇప్పుడయింది పన్నెండు గంటలు - భోజనం రెడీగా వున్నది - కావంటే టిఫిన్ తిందామన్నా అభ్యంతరం లేదు!" లోతుగా నవ్వినట్లుగా నవ్వాడు.

"అయితే లైటుగా టిఫెనే తీసుకుందాం!"

నా మాట వింటూనే వసంత లేచి నిలబడుతూ, మేం అలా తిరిగివస్తాం ... అన్నీ లోపలవున్నయి కానీయండి!" అన్నది.

"మీరుండరా!" అన్నాను.

శేఖరం. "వెళ్ళనీయిలే వాళ్ళను!" అన్నాడు.

నా అమాయకతకు నవ్వారేమో ననిపించింది తరువాత కొద్ది నిముషాలకే.

కాటేజీలోకి వెళ్ళాం.

— లోపల కాలుపెడుతుంటే గుర్తుకొచ్చింది. అక్కడ సీసాలు మాకోసరం ఎదురు చూస్తున్నయ్యని!

ముగ్గురి మధ్యగా టీపాయ్, దానిమీద నోరు తెరుచుకు చూస్తున్న మమ్మల్ని కవ్విస్తూ గోల్డెన్ యీగల్, హైవార్డు సోడాలూ ..

శేఖరం వెళ్ళి పట్టుకువచ్చి మా ముందుంచిన ప్లేటుమూత తీస్తే నులివెచ్చని ఆమ్లెట్ కట్లెట్, జీడిపప్పులు ..కనబడినయి.

నా రాక వాళ్ళకు ప్రయాసే కలిగించింది

వెచ్చటి బ్రాందీ గ్లాసులోకి గలగలా జారింది. చలపతి సోడా సీసాల మూతలు కిచుక్కుమనేలా లాగి - భోళామనిషి నవ్వుతున్నట్లుగా— గ్లాసుల్లోకి వంచాడు.

జీడిపప్పు ఒకటి తీసుకొని నోట్లో వేసుకున్నాను.

"ఇప్పుడు చెప్పు, రామం ఎందుకు రాలేదు?" కొద్ది క్షణాల తరువాత నిప్పులాంటి పానీయం గుండెల్ని మెలితిప్పుతున్నప్పుడు అడిగాను.

"ఎందుకు రాలేదో నాకయితే తెలియదుగాని— బహుశ! ఇక రాడేమోగూడా! — వాడికేదో పెద్ద కష్టమే వచ్చిపడిందని నాకనిపిస్తోంది!" శేఖరం సౌమ్యంగా అన్నాడు.

కాని చలపతి ఊరుకోలేదు. "వాడంత వెధవ ఇంకొకడు లేడు-వసంత గొంతుక కోశాడు!"

నిజమేమరి — నేను అదేం అని అడగలేకపోయాను.

వసంత అతడి భార్య అవుతోందని మాకేగాదు. చాలామందికి తెలుసు - ఆమె అతడితో భావి జీవితాన్ని అందమైన హర్మ్యంలా నిర్మించుకున్నది గూడా!

"వసంతకేమీ చెప్పలేదా?"

"అదేగదా ఈ బాధంతా ఇప్పుడు!...ఆమె జీవితాన్ని నరకంలో పడవేశాడు."

"వసంత అంటే విముఖత ఏర్పడలేదుగదా ?"

"కొన్ని గంటలలోనే ఎలా ఏర్పడుతోంది?... క్రితంకోతే చాలా గుప్తంగా_మా యిద్దరి ముందే వసంతను వివాహం చేసుకున్నాడు."

నేను ఉలిక్కిపడ్డాను.

"నిజంగానా ?"

"అబద్ధం చెప్పవల్సినపని మాకేంవున్నది?"

"మరి."తరువాత నోటివెంట మాట పెగల్లేదు. "వివాహం చేసుకొని అలా ఎందుకు ప్రవర్తించాడు?" కూడదీసుకొని అడిగాను.

"ఎవర్నడుగుదాం?"

"మీరంతా ఏం చేస్తున్నారు?"

"నీకోసం ఎదురుచూస్తున్నాం!" పక్కన నవ్వాడు చలపతి.

నుదురు చిట్లించాను.

"అవునురా!" చాలా సీరియస్ అన్నాడు శేఖరం. "మనం ఏదో ఒకటి ఆలోచించాలి... రామం మొగవెధవ, వాడేవైనా పరవాలేదు... వసంతను గురించే దిగులంతా! చూడు ఎలా చిక్కిపోయిందో?"

లోపల మెలికలు తిరుగుతున్న పానీయం నన్ను కుర్చీలో పైకి లేపుతోంది.

—చలపతి అగ్గిపుల్ల వెలిగించి ఖాళీ అయిన బ్రాంధీసీసాలో పడేస్తున్నాడు!

చిప్సును కరకరలాడిస్తున్నాను.

కారమో, ఉప్పో తెలియటంలేదు.అదో రుచి!

"వసంతతో మాట్లాడతాను!"

"ఏంవని?"

—నిజమే ఏంవని?

"మనకెంతతెలుసో వసంతకూ అంతేతెలుసు!" నాలిక మొద్దుబారినా స్వచ్ఛంగా మాట్లాడ ప్రయత్నిస్తున్నాడు చలపతి.

మాట మారుస్తూ. "కలకత్తా వద్దామనుకుంటున్నాంవోయ్, భగవాన్లూ" అన్నాడు శేఖరం.

"మీకిదే నా ఆహ్వానం!"

లేచి నిల్చుని-గాలిలో తేలుతున్నట్టుగా-అటూ యిటూ తిరగాలనిపిస్తోంది.

మరో సీసా బిరడా గాలిలో ఎగిరిపడింది!

"వద్దురా బాబులూ...మా అరుణకు తెలిసిందంటే నా ఒళ్ళు చీరేస్తుంది!"

—అరుణ కళ్ళముందు కదిలింది!

"అంటే యిప్పుడు పట్టించినంతవరకూ పరిమిషన్ ఉన్నదన్నమాట.మా చెల్లెమ్మకు నేను చెబుతాలే నీవు పట్టి త్రాగుబోతువుకావు...ఊఁ.. కానియ్" అన్నాడు గట్టిగా చలపతి

తెల్లలేదు నల్లగా, ఎర్రగా, నీలంగా-గ్లాసులో బుడగల క్రిందగా గిరగిరా తిరుగుతున్న పానీయం నా పెదాల దగ్గరకు చేరింది.

చేయి ఎగ్ పకోడీని అందుకుంటోంది.

నేను సర్వం మరిచిపోయాను__

తరువాత ఒకదానిమీద ఒకటి...

ఆపైన అరగంటకు గాబోలు.మైకం కమ్మినా. పరిసరాలను మరిచిపోని నేను లేచి నిలబడుతూ- "వెళుగుకావాలి!" అన్నాను.

ఎవరో అందించారుచేతికి — మసకమసకగా వున్నకళ్ళకు స్త్రీ ఆకారం వంకర టింకరగాకనబడింది!

అందుకుంటూనే. ఆవిడతోటే "వసంతను అరగంట తరువాత నాగదిలోకి రమ్మను!" అంటూనే పక్కగా నాకోసరం నిర్దేశించబడినగదిలో పక్కమీదకు వాలిపోయాను.

—నేనొచ్చిన ఆనందంలో నా మిత్రులు-నన్ను జట్టుపట్టుకులాక్కెళ్ళి - స్వర్గంలో విందారగిస్తున్నారు!

* * *

"అయితే నీవూ తక్కువవాడివి కాదన్నమాట!" చిన్నగానవ్వి అన్నది "విన్నాస్థితిలో చూడటం ఇదే మొదలు!"

నేనుబెడ్ మీద పడుకొనివున్నాను.

మంచానికి దగ్గరగా మోడాలాక్కొని కూర్చున్నది. వసంత.

మత్తు తగ్గిందేమో సిగ్గు ఆవరించింది. కళ్ళమీద నుండి చేతిని తీయలేకపోయాను.


"ఎదురుగ్గావున్న మనిషిని గూడా గుర్తించలేక పోయావు!"

మొఖంపక్కకు తిప్పుకున్నాను.

సన్నని పెనిమను ముళ్ళతో నొక్కిపట్టింది.

"అరుణకు తెలుసా నీవు త్రాగుబోతువని?"

"క్షమించు వసంతా!" బాధాబాధగా అన్నాను.




మొఖంమీదకు లాక్కోబోతున్న చేతిని గట్టిగా లాగేసి అకస్మాత్తుగా, "ఏంఅన్నయ్యా నాకేవితాన్ని ఏంచేద్దామనుకుంటున్నావ్?' అన్నది. చాలాదీనంగా వున్నది ఆకంఠం.

ఉలిక్కిపడ్డాను నేను.

ఆమెముఖంలోకి తదేకంగా చూడసాగాను.

పెదాలు భయంతో అల్లాడుతున్నాయి. కళ్ళు చుట్టూ దిగులు వలయమన్నుంది. లోతుపడిపోతున్న చెంపలు రామంచేసిన అన్యాయాన్ని వెలిగక్కుతున్నాయి.

ఆమెమొఖాన్ని చిరుచెమట ఆవరించింది.

"చెప్పుఅన్నయ్యా నన్నేంచేస్తావ్?"

ఆమె కళ్ళవెంట నీరు బొటబొటా కారసాగింది.

ఒంటరిగా వున్నప్పుడు ఎంతో ఆత్మీయంగా పిలిచే వసంత మాటలు నా నరనరాన్ని పట్టుకులాగినయి.

వసంతకు నేనే విధంగా సహాయంచేయగలను?

లేచి కూర్చుంటూ. "నిజంచెప్పు వసంతా! రామం ఎందుకలా చేశాడో నీకు తెలియదా?" అడిగాను.

"నేను తెలిసీ ఏ తప్పూ చేయలేదు!" అన్నది తల వంచుకొని.

నేనేం మాట్లాడలేక పోయాను.

"వెళ్ళేముందుగూడా నీకేమీ చెప్పలేదా?"

"రెండు రోజులకు వస్తానని వెళ్ళాడు!"

"ఎందుకు వెళ్ళాడు అసలు?"

"తెలియదు! నేను వివరాలు అడగలేదు... వాళ్ళ నాన్న దగ్గరనుంచి ఉత్తరం రాగానే వెళ్ళిపోయాడు!"

"మళ్ళా వివాహంగానీ చేసుకోలేదు గదా అక్కడ?"

నెత్తిన ఎవరో బాదినట్లుగా ఒణికిపోయింది వసంత!

ఆమె నోటమాట పెగలక నా మొఖంలోకి చూస్తూ కూర్చుండిపోయింది. అనునయంగా ఆమె చేతిమీద నా చేయి వేశాను.

"వాళ్ళ నాన్న వ్రాసిన ఉత్తరంగనుక చూసి వున్నట్లయితే నిజానిజాలు తెలిసివుండేవి!"

వసంత మాట్లాడలేదు.

ఆమె ఏడుస్తున్నది.

"ఛ! ఏడవకు!"

"నా కెందుకీ శిక్ష!... తనని మర్చిపొమ్మన్నారిక! రామం అనే మనిషి నా జీవితంలో ప్రవేశించలేదనుకోమంటారు...నిజాన్ని ఎలా కాదనగలను. హృదయాన్నే అర్పించుకోవటంగాకుండా, మంగళసూత్రమనే ఈ పవిత్ర బంధంతో నన్ను బంధించివేసుకున్న ఆయన్ను ఎలా మర్చిపోగలను?"

నా కనులు చమర్చినయి.

ఆమె ముఖంలోకి చూడలేక పోతున్నాను.

—అందుకే ఓ నిర్ణయానికి వచ్చాను.

'వసంతా! ఓ పని చేస్తాను...వాడి దగ్గరకు వెళ్ళివస్తాను..వాడినినావెంటబెట్టుకుతీసుకువస్తాను.. నీవు ధైర్యంగా వుండు! నీ అన్నయ్యగా నీకు చేయవలసిన సహాయమంతా చేస్తాను - నీవు ధైర్యంగా వుండు!"

వసంత కళ్ళకు కృతజ్ఞత పులుముకున్నది.

* * *

ఆ రోజు సాయంత్రం నేను ఊరికెళతాననగా. చలపతి ఎంబాసిడర్ లో రామం దగ్గరకు ముగ్గురం బయల్దేరాం - అంతకు క్రితం రోజే వాడికి మేం వస్తున్నట్లుగా టెలిగ్రాం ఇచ్చి!

వసంత రానన్నది

—రాకుండా వుండటమే ఒక విధంగా మంచి దేమో ననిపించింది!

వాడెందు కలా చేశాడో అగమ్యగోచరంగా వున్నది!

—నన్ను చూడలేకపోవటానికి—వసంతను ఇలా చేయటానికి గూడా కారణం ఒకటే అయి వుంటుందేమో ననిపించగా - నాకు తెలియని ఏదో మగతలో నేను పడిపోయాను!

రామం కేమి జరిగింది?

అర్థం కాలేదు...

ఉదయం ఎనిమిది గంటలకే ఎండ తీక్షణంగా వ్యాపించింది.

—రామాన్ని నావెంట తీసుకువస్తేను?

తల్లిదండ్రుల మాటలను ఎదిరించలేక ఒక అమాయకురాలికి అన్యాయం చేసే నైజం కాదు వాడిది!

మరి—?

దీనికి సమాధానం ఇంకో అరగంటకుగాని దొరకదు

వాడి కింకేమున్నాయి బాధలు?

డబ్బా?

ఊహూఁ...

ఎవరికీ అర్థంకానిదీ ఎవరికీ చెప్పుకోలేనిదీ వాడి నేదో పట్టి పీడిస్తోంది

కొద్ది రోజులు నా వెంట కలకత్తా తీసుకువెళ్ళి. వీలుంటే వసంతనుగూడా-వాడిని వాడి మనస్సుని బాగుచేయాలి!

ఈ క్షణాన ఆలోచిస్తుంటే రామంమీద ఆదుర్దా కంటే, వసంత దీనమైన చూపులూ, ఆమెకిచ్చిన వాగ్దానమూ నన్ను ఆవరించి వున్నాయి.

వసంతకు ఏ అన్యాయమూ జరగగూడదు!

నిజమే-శేఖరంఅన్నట్లుగా వాడు మొగవెధవ!

—కానీ వసంతో?

వాడియిల్లే ఆ గ్రామంలోకల్లా పెద్దది-అందుకా ఒకసారి చూచాం దానిని!

డ్రైవర్ ఆ యింటిముందు ఎంబాసిడర్‌ని ఆపాడు.

ఎక్కడినుంచో పిల్లలు పరుగెత్తుకుంటూ వచ్చి కారును చుట్టుముట్టారు-ఏదో వింత వస్తువును చూస్తూన్నట్లుగా.

ముందుగా నేనే కారు దిగాను.

శేఖరం దిగాడు.

డ్రైవర్ డోర్‌వేసి వెనగ్గా వచ్చాడు.

ఆ పెంకుటి మండువా యింటి సింహద్వారం మూసి వున్నది. ఆ ద్వారాన్ని చూస్తుంటే మూగబోయిన వీణ గుర్తుకు వస్తోంది!

—ఆ గృహంలో ఏ అశుభమూ జరగలేదు గదా?

అలాంటి ఆలోచనతో మనసు కొట్టుకున్నట్లు ఎక్కుతున్నప్పుడు, నా ఒళ్లు గగుర్పొడిచింది-కాళ్లు తడబడ్డాయి!

నేను చొరవగా ముందుకు అడుగు వేసి తలుపు తట్టాను.

ఎవ్వరూ పలకలేదు.

మళ్లా గట్టిగా కొట్టాను

"వెధవాయ్ ఎక్కడచచ్చావో?" డ్రైవర్ గొణుగుతున్నాడు.

తలుపు తెరుచుకున్న చప్పుడు—

రామం కాదుగదా?

ఊపిరి బిగబట్టుకొని ఆత్రంగా చూడసాగాను.

—రామం చెల్లెలు!

మమ్మల్ని చూస్తూనే వెక్కి వెక్కి ఏడ్చుకున్నది!

'రామం లేడా' అప్యాయంగా అడిగాను.

"లేడు" పాతాళంనుంచి వచ్చినట్లుందామాట

"ఎక్కడికి వెళ్లాడు?"

— వాడిని ఈ కొద్ది గంటలలోనూ చూడలేకపోతే?

"లేడు!" వణికింది ఆ కంఠం.

కారుదగ్గర పిల్లలు కొట్టుకున్నారల్లే వున్నది ఎవడో 'కెవ్వు' మన్నాడు.

క్షణం తల వెనక్కి తిప్పి మళ్ళా ముందుకు తిరిగాను.

"అదే-" అడగబోతున్నాను.

ఆ అమ్మాయి ఏడుస్తూ, వెనక్కి తిరిగి "లేడు... ఇక లేడు... రామం మాకు లేడు!" వెక్కివెక్కి ఏడుస్తూ అంటూ పరుగెత్తింది లోపలికి.

—అంతే?

ఆమె ఏడుపే వినిపిస్తున్నది!

నా ఒళ్ళంతా భయంతో జలదరించింది!

'రామం ఇక ఎవ్వరికీ లేడా?'

• • •

ఆ సాయంత్రం ఎవరు ఎంతగా చెప్పినా విన లేదు.

వసంతకు నా మొఖం చూపించలేను.

ఇంత ఘోరమైన అన్యాయం జరిగిన వసంత ఏడుస్తుండగా నేను చూడలేను!

విమానం ఎక్కాను.

• • •

కలకత్తాలో దిగాను.

సరిగా మూడురోజులకు నాకో ఉత్తరం వచ్చింది.

కవరుచించిన నేను ఆ వ్రాతను చూస్తూనే వణికిపోయాను.

రామం వ్రాశాడు- చచ్చిపోయిన రామం రాశాడు!

"మూర్తి"

జీవితంలో నీకుకనబడే ధైర్యంలేక ధైర్యంగా ఈ ఉత్తరంరాసి ఎంతో తృప్తిపడుతున్నాను.

నీకు ఎలారాయాలో అర్థంకావటంలేదురామూర్తీ ఎందుకంటే ఉత్తరం అంతా చదివి నీవు ఇట్టి ఫూల్‌విరా రామం అంటావ్—

అయినా అప్పటికి నేను వుండననుకో! —

నేను చచ్చిపోతున్నానురా

— ఆత్మహత్య చేసుకుంటున్నాను!

నేను మామూలుగా చచ్చిపోయాననుకుంటున్న నీవు షాక్ తినివుంటావు - అవునా?

నేను అందుకు ఆత్మహత్యచేసుకోవాలి?

# పాతఅచ్చులో కొత్తకథ

ఒక జమీందారుగారు తమ దివాణంలో-పెద్ద ఏనుగును తెప్పించారు. రైతులంతా వచ్చి చూచి "ఇంత పెద్ద ఏనుగకి ఎంత మేత కావాలో" అన్నారు.

జమీందారుగారు "కనుకనే మీరంతా యింటికి ఒక చొప్పకట్ట ఇచ్చుకోవాలి" అని ఆజ్ఞాపించారు.

ఆ తర్వాత కొన్నాళ్ళకు దివానుగారు గుర్రాన్ని కొన్నారు. రైతులు యింటికి రెండు చొప్పకట్టలు యిచ్చుకోవలసి వచ్చింది.

మరి కొన్నాళ్ళకు మానేజరుగారు పాడి ఆవును తెచ్చుకున్నారు. యింటికి మూడు చొప్పకట్టలు అయింది.

నిగామానుయింట్లో ఎలుకలకోసం పిల్లి పెంచారట. మానేజరుగారు ఆ చొప్పకట్టలు నాలుగు చేశారు.

యిప్పుడా ఏనుగులేదు. ఆ జమీందారు గుర్రముకూడా చచ్చిపోయాడు. దివానును ఎప్పుడో తీసేశారు గేదే పిల్లికూడా వుండి వుండవు

కాని రైతులు మాత్రం ఏటా నాలుగు చొప్పకట్టలు మామూలు యిచ్చుకుంటూనే వున్నారు.

ఒక పొడుపుకథకి మోడరన్ జవాబు.

"నూతిలో అంబలు వేసేవాళ్ళేగాని తీసేవాళ్ళు లేరు."

"వానచినుకులు"

కాదు ప్రభుత్వం వేసే పన్నులు.



అది స్త్రీపర్శ!

—మూడుతరాల వరకూ కాలుమీదకాలు వేసుకు కూర్చున్నా తరగని ఆస్తి వున్నది నేనేం చేయాలను కున్నా రావాల్సిన గుండెధైర్యమున్నది —

ఇంకెందుకురా 'చావు' అంటావ్!

—వసంతను వివాహం చేసుకున్నందుకు

—మీరంతా నాకు స్నేహితులయినందుకు!

—మీరందరూ కలిసి మీకడుపుతుంది పారి పోయిన నన్ను చూడటానికి వస్తున్నామని యిచ్చిన టెలి గ్రాముచూచి భయపడినందుకు!

అవునురా బాబులూ-మీరంటే చచ్చేభయంనాకు!

నీకు చెప్పేవుంటాడు శేఖరం. చలపతి - నేను వసంతను వివాహం చేసుకున్నాను!

కొద్దిక్షణాలలో చచ్చిపోకున్ననాకు ఆవిషయాన్ని నలుగురికీ తెలియ చేయవద్దనీ, వసంతకు మరింత అన్యాయం చేయవద్దని వేడుకుంటున్నాను-అయినా అలాతెలిసుకే స్తే 'నేను చచ్చినంత ఒట్టే' ననే ఒట్టు వేసుకోవటంలేదు - ఎందుకంటే దానికి విలువ లేదుగనుక! - మన మిత్రత్వంమీద గౌరవం వుంటే నా మాట—చివరిమాట—మన్నించండిరా నాన్నలూ—వాళ్ళకూ వేరేఉత్తరాలు వ్రాస్తున్నాను వసంతకువ్రాసే ధైర్యంలేక

—నేను చచ్చిపోతున్నాను!

నిన్ను విడిచి, శేఖరాన్నివిడిచి, చలపతిని విడిచి, మా అమ్మని విడిచి. మా నాన్నను విడిచి. మా చెల్లెని విడిచి నేనే వసంత అయిన వసంతనువిడిచి చచ్చిపోతున్నానురా బ్రదర్!

వసంతను గుళ్ళో అతి రహస్యంగా నా సహ ధర్మ చారిణిగా చేసుకున్న మరునాడే. మా నాన్న దగ్గరనుంచి ఉత్తరం వచ్చింది— వెంటనే రారా అంటూ!

వెళ్ళాను.

నాకు వివాహంట!

ఎవరో వస్తున్నారట నన్ను చూచేందుకు!

ఏం చేయాలి నేను? అర్థం కాలేదు నాకు.

కళ్ళముందు వసంత కదులుతోంది. మీరంతా కనబడుతున్నారు - మా నాన్న కనబడుతున్నాడు.

—వివాహం చేసుకోనన్నాను.

నాకు పెళ్ళి అయ్యిందన్నాను.

—నాకు పెళ్ళయిందని చెప్పే ధైర్యం ఆ క్షణాన నాకు లేకపోయింది.

గమ్మత్తేమిటంటే-నన్ను చూడటానికి వచ్చింది వసంతవేపు వాళ్ళు!

నిజం!

నేను నమ్మలేకపోయాను ఆ విషయాన్ని!

ఆనందం అంబరమీద పడుగెత్తాను...అంబ లని ఎందుకంటున్నానంటే మరుక్షణంలోనే క్రింద పడ్డాను గనుక!

అరగంట వంభాషణలలో మా నాన్న దావ నంగా పేకి లాగింది - వసంత నాకు చెల్లెలవర అవుతుందనే నగ్నసత్యం!

నేను భరించలేని నిజం అది!

ఆమె. వసంత.నా చెల్లెలు - నా అర్థాంగి అయి సరిగ్గా ఇంకా మూడు రోజులయినా కాలేదు!

అందుకే మా వివాహం గురించి మరెవ్వరికీ తెలియనీయవద్దని వేడుకుంటున్నాను — ఈ విష యము మరో మనిషికి — అందునా వసంతకు తెలియనీయవద్దని నిన్ను ప్రాధేయపూర్వకంగా వేడుకుంటున్నాను.

మీరొస్తున్నారంటే భయమేసింది — వస్తూ లాక్కువెళతారు — వసంత దగ్గరకు లాక్కు వెళ తారు—నన్ను నా చెల్లెలి దగ్గరకు ఆమె భర్తగా లాక్కువెళతారు!

నేనిది భరించలేను.

భరించలేనురా, బ్రదర్స్!

—నేనుగాదు, ఎవరూభరించలేరు ఈవిషాన్ని!

అందుకే—

మీ అందరికీ నా నమస్కారములు.

ఉంటామరి!

జీవితానికి, మీకూగూడా బై బై...

—రామం

## నీవూ-నీచుట్టూ ప్రపంచం

(12వ పేజీ తరువాయి)

కన్పించగా, వామపక్షాలన్నీ హర్షించాయి సిండి కేటు నాయకుడు పాటిల్ 'తొందరపాటు చర్య' అని వాపోయాడు. రాజకీయంగా యిది సిండికేటుకే తలదిమ్మ తిరిగే దెబ్బ అనడంలో సందేహంలేదు

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ఢిల్లీ సమావేశంలో మురార్జీ రాజీనామాను గురించి చర్చలు జరిగాయి. ప్రధాని-మురార్జీల మధ్య వున్న విభేదాలను తొల గించేందుకు పార్టీ ఐకమత్యాన్ని కాపాడేందుకు నిజలింగప్పకు అధికారమిస్తూ తీర్మానించింది కాని బ్యాంకుల జాతీయకరణనుగురించి మీమాంస లేవదీసేందుకు సిండికేట్ నాయకులకు దమ్ము లేకపోయాయి.

పార్లమెంటరీ కాంగ్రెసుపార్టీ కార్యవర్గం బ్యాంకుల జాతీయకరణకు హస్తం వెల్లడించింది. అదివరకటి అంచనాల ప్రకారం కార్య వర్గంలో సిండికేటుకే మెజారిటీ వుందనీ. ప్రధాని వర్గీయులు మైనారిటీగా వున్నారని వదంతులున్నాయి. ఐనప్పటికీ యీ సమస్యపై తమవ భర్తనలకు సిండికేట్ అనుచరులు జంకా రంటే వారి రాజకీయ బలహీనతకు చిహ్నమన వచ్చు మురార్జీనుండి ఆర్థికశాఖను గుంజుకున్నం దుకు కొందరు ప్రధానిని విమర్శించారు. కాని ప్రధాన సమస్యను విడచి వ్యక్తిగతంగా అన్యా యం జరిగినట్లు వాదించడంవల్ల 'నేల విడచిసాము చేసిన చందమయింది.

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ జనరల్‌బాడీ సమా వేశంలో సహజంగానే బ్యాంకుల జాతీయకరణకు హర్షామోదాలు లభించాయి. సిండికేటు నాయకులు. అనుచరులుకూడా రాష్ట్రపతిఎన్నికలోపల ప్రధానితో ముఖాముఖిగా తగాదా పడేందుకు జంకుతున్నారు అలా జరిగితే సంజీవరెడ్డి పరాభవానికి దారితీయ వచ్చునని గాభరాపడుతున్నారని తెలుస్తోంది.రాష్ట్ర పతిగా తమ కనుకూలుని ప్రతిష్ఠించాక ప్రధాని ఇందిరాగాంధి అంతు తేల్చాలని ఎదురు తెన్నులు చూస్తున్నారని ద్యోతకమవుతున్నది.

## సుప్రీంకోర్టు తీర్పు

బ్యాంకుల జాతీయ కరణను వ్యతిరేకించుతూ పెట్టుబడిదారులు సుప్రీంకోర్టులో పిటీషన్లు దాఖలు చేశారు. ఆర్డినెన్సు అమలుజరపకుండా స్టే ఆర్డరు యివ్వాలని కోరారు. తమ తీర్పు యిచ్చేవరకు ఆయా బ్యాంకు డైరెక్టర్ల ఛైర్మన్‌ను మార్చరాదనీ. బ్యాంకింగ్ చట్ట నిబంధనలకు విరుద్ధంగా ప్రభు త్వం ఆదేశించరాదనీ తాత్కాలిక స్టే ఉత్తరువు జారీ చేసింది.

బ్యాంకుల జాతీయ కరణకు దీనివల్ల ఎలాంటి ప్రమాదం లేదని ప్రధాని ప్రకటించారు. పార్ల మెంటులో వెంటనే బ్యాంకుల జాతీయకరణ బిల్లును ప్రవేశ పెట్టేందుకు ప్రభుత్వం అనుమతి కోరింది. ఈ వైఖరిని స్వతంత్ర. జనసంఘ పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. యస్. కె పాటిల్. మురార్జీ దేశాయ్ వగైరా పార్లమెంటు సమావేశానికి గైరుహాజరయ్యారు 260 46 ఓట్లతో లోక్‌సభ బిల్లు ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. వామపక్షాలన్నీ ప్రతిపాదనను బలపరచాయి.

28వ తేదీ సోమవారం పార్లమెంటులో బిల్లుపైచర్చ ప్రారంభమవుతుంది. శుక్రవారం కాంగ్రెసుపార్టీ ఆదేశాన్ని ధిక్కరించి గైరుహాజరైన కాంగ్రెసు పెద్దలు ఇకముందు ఏమిచేస్తారో చూడాలి. పార్టీ శిక్షణను ధిక్కరించే వారిపై పార్లమెంటరీ కాంగ్రెసుపార్టీ ఏమిచర్య తీసుకుంటుంది? బ్యాంకుల జాతీయకరణను తలపెడితే కాంగ్రెసు పార్టీనే బ్రద్దలు చేస్తానన్న మిస్టర్ పాటిల్ ఏమి చేస్తాడు?

## పాటిల్ నిజరూపం?

ఢిల్లీ రోటరీ క్లబ్బులో 24వ తేదీన ఉపన్యసించుతూ భారతదేశంలో ప్రజాస్వామ్య సంప్రదాయాలే లేవనీ. నిరంకుశాధికారానికి తలవొంచడానికే ప్రజలు అలవాటుపడ్డారనీ నిందించుతూ మాట్లా డాడు. కాంగ్రెసు అధిష్ఠానవర్గంలో ముఖ్యుడిలా వదరడం క్షంతవ్యంకాదు. ఇలాంటి ద్రోహాల చెలగాటానికి అవకాశమిస్తే కాంగ్రెసు పార్టీయే ప్రజాస్వామ్యానికి తిలోదకా లిచ్చినట్లవుతుంది.

పాటిల్‌వంటి దుష్టగ్రహాలు భారతదేశంలో ఫాసిస్టు నియంతృత్వాన్ని స్థాపించాలని కోరు తున్నారనడానికి అతడి రోటరీక్లబ్ ఉపన్యాసమే ప్రత్యక్ష నిదర్శనం. ఐతే ప్రజాస్వామ్య పార్టీలన్నీ ఐక్యంగా నిలబడితే పాటిల్ దుష్ట పన్నాగాలను ఓడించగలవు. భారత ప్రజానీకం దేశమంతట్లా ఐక్య కంఠంతో నియంతృత్వ పోకడలను నిర సించుతుందని విశ్వసించుతున్నాం.

జూలై 27